క్లుప్తంగా

ధ్యానంతో ఏకాగ్రత



మాట్లాడుతున్న శివాకుమార్ బాలాజీ

గార: ధ్యానంతో ఏకాగ్రత సాధించవచ్చని, ప్రతి రోజూ ధ్యాన సాధన చేయాలని ధ్యాన నిర్వాహకులు శివకుమార్ బాలాజీ అన్నారు. శనివారం బుద్ధా పాఠశాలలో యువ టూరిజం క్లబ్ ఆధ్వర్యంలో ధ్యాన శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధ్యానం ద్వారా మనలోని ప్రతికూల ఆలోచనలు దూరమవుతాయని చెప్పారు. విద్యార్థుల్లో వ్యక్తిత్వం, మంచి నడవడిక ఏర్పడుతుందన్నారు. కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ బి.ఎర్రన్న, ధ్యాన శిక్షణా ప్రతినిధులు పాల్గొన్నారు.

పోలింగ్‌స్టేషన్ పరిశీలన



ఓటరు జాబితాను పరిశీలిస్తున్న ఆర్డీఓ రంగయ్య

గార: మండలంలో బందరువానిపేట పోలింగ్ స్టేషన్‌ను ఆర్డీఓ సీహెచ్ రంగయ్య శనివారం సందర్శించారు. శని, ఆదివారాల్లో ఓటర్ల చేర్పులు, మార్పులపై పోలింగ్ కేంద్రాల వద్ద జరుగుతున్న కార్యక్రమాన్ని పరిశీలించారు. డాక్యుమెంట్లను పరిశీలించి నిర్ణయం తీసుకోవాలన్నారు. ఓటరు ప్రక్రియలో అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ జెన్ని రామారావు తదితరులు పాల్గొన్నారు.

ఆదిత్యుని సన్నిధిలో బాలల పరిరక్షణ కమిషన్ చైర్మన్



అప్పారావుకు జ్ఞాపిక అందజేస్తున్న సూపరింటెండెంట్

అరసవల్లి: ప్రత్యక్ష దైవం అరసవల్లి సూర్యనారాయణ స్వామిని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు కుటుంబసమేతంగా శనివారం దర్శించుకున్నారు. ఆలయ సంప్రదాయం ప్రకారం అధికారులు, అర్చకులు గౌరవ స్వాగతం పలికి అంతరాలయ దర్శనం చేయించారు. ప్రధానార్చకులు ఇప్పిలి శంకరశర్మ ఆలయ విశిష్టతను వివరించి వేదాశీర్వచనం అందజేశారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ కృష్ణమాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకింగ్ సేవలపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న సంచాం యూనియన్ బ్యాంక్ సిబ్బంది

రణస్థలం: ఖాతాదారులకు సమగ్ర బ్యాంకింగ్ సేవలపై అవగాహన ఉండాలని సంచాం యూనియన్ బ్యాంక్ మేనేజర్ వరసత్య లోవ తెలిపారు. మండలంలోని పైడిభీమవరంలో విజిలెన్స్ అవగాహన వీక్-2023 సందర్భంగా ఖాతాదారులతో కలిసి అవగాహన ర్యాలీ చేపట్టారు. ఆన్‌లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏటీఎం కార్డులు అపరిచిత వ్యక్తులకు ఇవ్వొద్దన్నారు. అనంతరం మొక్కలు నాటారు. పైడిభీమరం జిల్లా పరిషత్ విద్యార్థులకు ఈజీ రైటింగ్‌పై పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

పత్తి సాగుపై అవగాహన



మాట్లాడుతున్న కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త కిరణ్‌కుమార్

రణస్థలం: వర్షాభావ పరిస్థితుల్లో పత్తి పంటలో దిగుబడి పెంచే విధానంపై రైతు భరోసా కేంద్రం సిబ్బంది క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కల్పించాలని అమదాలవలస కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త ఎస్.ఎం.ఎస్ డాక్టర్ ఎస్.కిరణ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని వ్యవసాయ ఏడీఏ కార్యాలయంలో రణస్థలం, లావేరు మండలాలకు చెందిన రైతు భరోసా కేంద్రం సిబ్బందికి పత్తి, మొక్కజొన్న పంటల సాగు పద్ధతులపై శిక్షణ ఇచ్చారు.ఎరువులు, చీడ పీడలపై యాజమాన్య పద్ధతులు వివరించారు. కత్తెరపురుగు కట్టడికి ఏలాంటి మందులు వాడాలో సూచించారు. జిల్లా వనరుల కేంద్రం డీడీఏ కె.త్రినాథస్వామి, ఏఓ వై.సూర్యకుమారి, ఏడీఏ వి.శ్రీనివాసరావు, ఏఓలు డి.విజయ్‌భాస్కరరావు, మహేష్‌నాయుడు పాల్గొన్నారు.

సంకల్పమే విజయసూత్రం

సాక్షి మీడియా గ్రూప్ ఆధ్వర్యంలో గ్రూప్-1, గ్రూప్-2 అవగాహన సదస్సు

లక్ష్యం సాధించాలనే బలమైన సంకల్పమే మనల్ని విజయతీరాల వైపు నడిపిస్తుందని వక్తలు పేర్కొన్నారు. శ్రీకాకుళం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ(అటానమస్) కళాశాల సెమినార్ హాల్‌లో 'సాక్షి' మీడియా గ్రూప్ ఆధ్వర్యంలో శనివారం గ్రూప్-1, గ్రూప్-2పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు విద్యారంగ నిపుణులు హాజరై నిరుద్యోగ అభ్యర్థులకు దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమానికి పెద్ద ఎత్తున యువత తరలివచ్చారు.

-శ్రీకాకుళం న్యూకాలనీ



సెమినార్ హాలు నిండిపోవడంతో నిల్చుని వింటున్న అభ్యర్థులు



సెమినార్ కోసం రిజిస్ట్రేషన్ చేయించుకుంటున్న అభ్యర్థులు



హాజరైన దివ్యాంగ అభ్యర్థి



విషయాలను నోట్ చేసుకుంటూ..

సన్నద్ధతపై అవగాహన కలిగింది..



నేను గ్రూప్స్‌కు, ఏపీపీఎస్సీకి సన్నద్ధమవుతున్నాను. ప్రిపరేషన్‌పై కొన్ని సందేహాలు ఉండేవి. కానీ సాక్షి ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సుకు హాజరవడంతో సందేహాలన్నీ నివృత్తి కలిగాయి.

- రాఘవనాయుడు, రణస్థలం

చదువే ఆయుధం..



మన చేతిలో ఒకే ఒక్క ఆయుధం చదువే. గతంతో పోలిస్తే గ్రూప్స్‌స్థాయి, సిలబస్, కంటెంట్ పెరిగింది. నిత్యం న్యూస్ పేపర్స్‌ను చదువుతు నోట్స్ ప్రిపేర్ చదువుకోవాలి. సెల్ ఫోన్ జీవితానికి ఉపయోడేలా వాడుకోవాలి.

- డాక్టర్ బాడాన దేవభూషణరావు, విద్యావేత్త, లయన్స్‌క్లబ్ ముఖ్య ప్రతినిధి

భయాన్ని వీడాలి..



శ్రీకాకుళం తొలిసారిగా రావడం చాలా ఆనందంగా ఉంది. సివిల్స్, గ్రూప్స్‌కు సన్నద్ధమవుతున్న విద్యార్థులు ముందుగా భయాన్ని వీడాలి. శ్రీకాకుళం విశిష్టతలు మొదలుకుని, ఆంధ్రప్రదేశ్, భారత దేశం, వరల్డ్ హిస్టరీపై పట్టు సాధించాలి.

- ప్రవీణ్‌కుమార్, సీఎస్‌బీ ఐఏఎస్ అకాడమీ ఫ్యాకల్టీ

మా కాలేజీలో జరగడం ఆనందంగా ఉంది..



సాక్షి మీడియా గ్రూప్ ఆధ్వర్యంలో జరిగిన గ్రూప్-1, గ్రూప్-2 అవగాహన సదస్సుకు శ్రీకాకుళం మహిళా డిగ్రీ కళాశాల వేదికగా నిలవడం చాలా సంతోషంగా, గర్వంగా ఉంది. సాక్షి మీడియా గ్రూప్ చొరవ ప్రశంసనీయం.

- డాక్టర్ కె.సూర్యచంద్రరావు, ప్రిన్సిపాల్ ప్రభుత్వ మహిళా డిగ్రీ(అటానమస్) కళాశాల శ్రీకాకుళం

అవగాహన కలిగింది..



ఈ సదస్సుకు హాజరుకాక ముందు నాకు సివిల్స్, గ్రూప్స్‌పై కనీస అవగాహన లేదు. సాక్షి మీడియా ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులో బాలలత స్పీచ్ విన్న తర్వాత అవగాహన కలిగింది.

- విద్య, డిగ్రీ ఫైనలియర్ విద్యార్థిని

నూతనోత్సాహం వచ్చింది..



ఏపీపీఎస్సీ, సివిల్స్, గ్రూప్స్‌కు ప్రిపేర్ అవుతున్నాను. కోచింగ్ సెంటర్లలో శిక్షణ తీసుకున్నాం. వివిధ టాపిక్స్‌పై ముఖ్యంగా పరీక్షకు సమయ కేటాయింపు కొంత ఆందోళన ఉండేది. ఈ సదస్సు ద్వారా నాలో నూతనోత్సాహం వచ్చింది.

- పావని ప్రియ, శ్రీకాకుళం

చాలా ప్రేరణ కలిగించారు..



వివిధ పోటీలకు సిద్ధమవుతున్నాం. ఇలాంటి సదస్సుల ద్వారా పరీక్షలపై స్పష్టమైన అవగాహన కలుగుతుంది. సెమినార్ నిర్వహించిన సాక్షి మీడియాకు ధన్యవాదాలు.

- మోహిణి గాయత్రి, నరసన్నపేట

రూ.1.15 కోట్లతో రోడ్డు నిర్మాణం



తారురోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

రణస్థలం: సామాజిక కార్పొరేట్ బాధ్యతలో భాగంగా పరిశ్రమల యాజమాన్యాలు గ్రామాల అభివృద్ధికి తోడ్పాటును అందించాలని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. మండలంలోని కొవ్వాడ గ్రామంలో న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ వారు సామాజిక కార్పొరేట్ బాధ్యతలో భాగంగా రూ.1.15 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న తారు రోడ్డుకు ఎమ్మెల్యే శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొవ్వాడ అణు విద్యుత్ ప్రాజెక్టులో భాగంగా గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు 1.2 కిలో మీటర్ల మేర తారురోడ్డు నిర్మాణానికి ఎన్‌పీసీఎల్ ముందుకు రావాడం సంతోషించదగిన విషయమన్నారు. ఈ కార్యక్రమంలో అణు విద్యుత్ చీఫ్ ఇంజినీరు బంగారయ్య శెట్టి, అడిషనల్ చీఫ్ ఇంజినీర్ రవికుమార్, సైంటిఫిక్ అధికారి రవితేజ, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి పిన్నింటి సాయికుమార్, జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మహంతి పెదరామినాయుడు, టెలికాం డైరెక్టర్ బడి రాంబాబు, సర్పంచ్ అల్లిపల్లి రాముడు, నాయకులు మైలపల్లి గురువులు, జగ్గులు, పట్టయ్య, అప్పన్న, చీకటి నర్సింహమూర్తి, సత్యం, తదితరులు పాల్గొన్నారు.

16 నుంచి అయ్యప్పలకు ఉచిత అన్నప్రసాదం



మాట్లాడుతున్న అయ్యప్పసేవా సంఘం సభ్యులు

శ్రీకాకుళం కల్చరల్: ఈ నెల 16 నుంచి డిసెంబరు 26 వరకు అయ్యప్ప దీక్షాపరులకు ఉచితంగా అన్నప్రసాద వితరణ చేయనున్నట్లు అయ్యప్ప సేవా సమితి సభ్యులు ప్రకటించారు. శ్రీకాకుళంలో శనివారం సేవా సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జి.టి.రోడ్డులోని స్టేట్ బ్యాంకు మెయిన్ బ్రాంచి ప్రక్కన అన్నప్రసాద వితరణ జరుగుతుందన్నారు. 2017 నుంచి ఉచిత ప్రసాద వితరణ నిర్వహిస్తున్నామని, ఈ ఏడాదీ కొనసాగిస్తామని చెప్పారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించి, సనాతన హైందవ సంప్రదాయాన్ని కాపాడేందుకు కృషి చేస్తామని సమితి అధ్యక్షుడు గుమ్మా నగేష్ తెలిపారు. కార్యక్రమంలో కోణార్క్ శ్రీను, పొన్నాడ రుషి, వురిటి శ్రీనివాస్, ఆఫీస్ శ్రీను, పాపారావు గురుస్వామి, కుమార స్వామి, కొండ స్వామి, గణేష్ స్వామి, రెడ్డి జగన్నాథం, ఈశ్వరరావు పాల్గొన్నారు.

విద్యార్థులకు కళ్లద్దాల పంపిణీ



కళ్లద్దాలతో విద్యార్థులు, వైద్యులు, ఉపాధ్యాయులు

శ్రీకాకుళం రూరల్: మండలంలోని శాస్త్రులపేట మహాత్మాజ్యోతి పూలే బాలుర రెసిడెన్సియల్ పాఠశాల విద్యార్థులకు జగనన్న ఆరోగ్య సురక్ష (జాతీయ అంధత్వ దృష్టిలోపం నివారణ) కార్యక్రమంలో భాగంగా శనివారం కంటి పరీక్షలు నిర్వహించారు. అనంతరం 33 మందికి కళ్లద్దాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ బి.నమ్రతా, అప్తాలమిక్ అధికారి ఎంఆర్‌కే దాస్, ప్రిన్సిపాల్ జల్లు లక్ష్మణమూర్తి పాల్గొన్నారు.

పారదర్శకంగా ఓటరు జాబితాల రూపకల్పన



ఓటర్ జాబితా పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టర్ నవీన్

ఎచ్చెర్ల క్యాంపస్: ఓటరు జాబితాలను పారదర్శకంగా రూపొందిస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్ అన్నారు. కుశాలపురంలో నిర్వహిస్తున్న ఓటరు నమోదు శిబిరాన్ని ఆయన శనివారం పరిశీలించారు. తప్పులు లేకుండా ఓట రు జాబితాలు రూపొందించాలని సూచించా రు. ఓటరు జాబితాల్లో డబుల్ ఎంట్రీలు లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. స్థానిక ప్రజల నుంచి అభ్యంతరాలు స్వీకరించి వాటిపై దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. తహసీల్దార్ టి.సత్యనారాయణ పాల్గొన్నారు.

తిరుమల సన్నిధిలో మంత్రి ధర్మాన



వెంకన్నను దర్శించుకున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): తిరుమల వేంకటేశ్వర స్వామిని రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు, కుటుంబ సభ్యులు వైఎస్సార్‌సీపీ యువనేత రామ్‌మనోహర్‌నాయుడు, సుశ్రీలు శనివారం దర్శించుకున్నారు. వారితో పాటు పార్టీ మీడియాసెల్ ఇన్‌చార్జి మండవల్లి రవి, కావవరపు సీజు ఉన్నారు.

ధర్మమార్గంలో నడవాలి

శ్రీకాకుళం కల్చరల్: ప్రతి వ్యక్తి ధర్మంగా మెలిగినప్పుడే ముక్తి లభిస్తుందని వక్త రంగడు ప్రసాదరావు అన్నారు. స్థానిక ఉపనిషన్మందిరంలో జరుగుతున్న వాల్మీకి జయంతి ఉత్సవాలలో భాగంగా రావణ-విభీషణ, మాల్యవంత, కుంభకర్ణల ధర్మ సంవాదంపై శనివారం ప్రసంగించారు. కార్యక్రమంలో డాక్టర్ పులఖండం శ్రీనివాసరావు, డాక్టర్ సనపల నారాయణమూర్తి, నిష్ఠల నర్సింహమూర్తి, భాస్కరరావు, ఎం.శ్రీనివాసరావు, రమ్య, కల్యాణి, సరస్వతి, బాబూరావు, కామేశ్వరరావు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష దేశానికే ఆదర్శం

• ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్



బంటుపల్లిలో వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

రణస్థలం: జగనన్న ఆరోగ్య సురక్ష దేశానికే ఆదర్శంగా నిలిచిందని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. మండలంలోని బంటుపల్లి గ్రామ సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి గ్రామాల్లో విశేష స్పందన వచ్చిందన్నారు. ప్రజల ఆరోగ్యానికి సీఎం జగన్‌మోహన్ రెడ్డి ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి పిన్నింటి సాయికుమార్, జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, పార్టీ మండల అధ్యక్షులు మహంతి పెదరామినాయుడు, బంటుపల్లి మాజీ సర్పంచ్ పొశపు ముకుందరావు, నాయకులు వెలిచేటి సుధాకర్, గోపిన నారాయణరావు, జి.గోపాలరావు, పొశపు వెంకటరావు, ముంగం చిన్నారావు, యండ తవుడు, టొంపల అప్పారావు, ఉప్పాడ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఓటు నమోదుపై అవగాహన ర్యాలీ



రణస్థలం: అవగాహన ర్యాలీలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు

రణస్థలం: యువతీ, యువకులు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని తహసీల్దార్ సనపల కిరణ్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రత్యేక ఓటర్ల నమోదు సందర్భంగా వివిధ కళాశాలల విద్యార్థులతో అవగాహన ర్యాలీ, మానవహారం చేపట్టారు. రాజ్యాం మనకు కల్పించిన ఓటు హక్కును ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజా స్వామ్యంలో ఓటు వజ్రాయుధంతో సమానమన్నారు. జే.ఆర్.పురం ఎస్సై జి.రాజేష్, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి పిన్నింటి సాయి కుమార్, జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్, వీఆర్వోలు అప్పలనాయుడు, జగన్నాథం, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

బాతువలో ర్యాలీ..

జి.సిగడాం: రాష్ట్ర, జిల్లా ఎన్నికల అధికారుల ఆదేశాల మేరకు బాతువ గ్రామంలో ప్రత్యేక ఓటర్ల నమోదు కోసం శనివారం ర్యాలీ చేశారు. ఎచ్చెర్ల నియోజకవర్గం ఎన్నికల రిట్నరింగ్ అధికారి బెవర పద్మవతి, మండల అసిస్టెంట్ రిట్నరింగ్ అధికారి పప్పల వేణుగోపాలరావు ఆధ్వర్యంలో గ్రామంలో ఉన్న వివిధ పార్టీ నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. వీఎల్‌ఓలు తప్పనిసరిగా ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ కేంద్రాల్లో ఉండాలన్నారు. ఓటర్ల నుండి అభ్యంతరాలు ఉంటే పరిష్కరించాలన్నారు.

వెంకన్నకు విశేష అలంకరణ



నారాయణ తిరుమలలో వేంకటేశ్వరుడు



చిన్నబజారులో తులసిమాలల అలంకరణలో స్వామివారు

శ్రీకాకుళం కల్చరల్: గుజరాతిపేటలోని నారాయణ తిరుమల కొండపై వెలసిన వేంకటేశ్వర స్వామికి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు గురుగుబెల్లి శ్రీనివాసులు ఆధ్వర్యంలో సుప్రభాత సేవ, అష్టోత్తరశతనామాలు, భక్తుల గోత్రనామాలతో పూజలు జరిగాయి. వెంకట రామానుజ సేవాశం ఆధ్వర్యంలో సామూహిక విష్ణు సహస్ర నామ పారాయణలు నిర్వహించారు. చిన్నబజారులోని దూదివారి వేంకటేశ్వరస్వామి ఆలయంలో అర్చకులు శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో స్వామి వారికి తులసిమాలలతో అలంకరించారు.

ఓటరు నమోదుపై ప్రత్యేక దృష్టి

• కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్
• స్పెషల్ డ్రైవ్ ఆకస్మికంగా తనిఖీ

శ్రీకాకుళం పాతబస్టాండ్:

ఓటరు నమోదు స్పెషల్ డ్రైవ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్ అధికారులను ఆదేశించారు. శ్రీకాకుళంలోని ఎన్టీఆర్ మున్సిపల్ పాఠశాలలో శనివారం ఏర్పాటు చేసిన స్పెషల్ డ్రైవ్‌ను కలెక్టర్ పరిశీలించారు. ఓటర్ తొలగింపులు, చేర్పులు, అభ్యంతరాల నమోదు, మహిళలు, పురుషుల ఓటర్ల వ్యత్యాసంపై ఆరాతీశారు. బూత్ లెవెల్ అధికారులకు ఫారం-6, 7, 8 ద్వారా సరిచేసుకునే అవకాశం ఉందని, దీనిపై విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. ఓటరు జాబితాలను ప్రతి ఒక్కరు పరిశీలించుకోవాలన్నారు. ఫారం 7, 8 ద్వారా వాటిని సరిచేసుకునే అవకాశం ఉందన్నారు. ముసాయిదాలోని క్లెయిములు, అభ్యంతరాలను డిసెంబరు 9 వరకు స్వీకరిస్తారని చెప్పారు. శాటిని డిసెంబరు 26 నాటికి పరిష్కరించి 2024 జనవరి 5న తుది జాబితా ప్రచురణకు సిద్ధమవుతుందని వివరించారు. పారదర్శక ఓటర్ల జాబితాకు అందరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి సీహెచ్ రంగయ్య, మున్సిపల్ కమిషనర్ చల్లా ఓబులేసు, శ్రీకాకుళం తహశీల్దార్ కె.వెంకటరరావు, బూత్ లెవెల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



ఓటరు నమోదు ప్రక్రియను పరిశీలిస్తున్న కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్

శ్రీకాకుళం రూరల్: మండల పరిధిలోని పాత్రునివలసలో 257, 258, 259 పోలింగ్ బూత్‌లను జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్ శనివారం పరిశీలించారు. ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా కొత్త ఓటర్ల నమోదు పరిశీలించారు. కార్యక్రమంలో ఆర్‌డీఓ సీహెచ్ రంగయ్య, తహశీల్దార్ ఎస్.వెంకట్రావు, వీఆర్వో రాము తదితరులు పాల్గొన్నారు.



శ్రీకాకుళం రూరల్: పోలింగ్ బూత్‌లను పరిశీలిస్తున్న జేసీ నవీన్

కరజాడలో గ్రామసభ

శ్రీకాకుళం రూరల్: కరజాడ రైతు భరోసా కేంద్రం వద్ద శనివారం మండల వ్యవసాయాధికారి ఉషాకుమారి ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. రెండో విడత రైతు భరోసా అర్హత సాధించిన లబ్ధిదారుల జాబితాను చదివి వినిపించారు. కార్యక్రమంలో కరజాడ సర్పంచ్ కొంక్యాన లక్ష్మీ గోవిందరావు, రైతులు పాల్గొన్నారు.